# సత్యమైన స్నేహిగా అయ్యి ఒకే బాబా ద్వారా సర్వసంబంధాలను సాకారంలో అనుభవం చేసుకోండి .......16-12-93

### సాకార స్వరూపంతో సర్వసంబంధాలను అనుభవం చేయించే బాప్‌దాదా తన స్నేహిపిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు విశ్వస్నేహి బాప్‌దాదా తన అతిస్నేహి మరియు సదా బాబాకి తోడు మరియు సహయోగి అయిన ఆత్మలను చూస్తున్నారు. నలువైపుల ఉన్న బ్రాహ్మణ ఆత్మలందరు తప్పక స్నేహిలే మరియు ఆ స్నేహమే బ్రాహ్మణ జీవితంలోకి పరివర్తన చేసింది. అయినా కానీ మూడు రకాలైన స్నేహిలు ఉన్నారు - 1. స్నేహం చేసేవారు 2. స్నేహాన్ని నిలుపుకునేవారు 3. స్నేహంలో లీనమైనవారు. లీనం అవ్వటం అంటే సమానంగా అవ్వటం.

**1. స్నేహం చేసేవారు** - అప్పుడప్పుడు స్నేహం చేస్తున్నారు కానీ చేస్తూ, చేస్తూ అప్పుడప్పుడు స్నేహం తెగిపోతుంది, అప్పుడప్పుడు జోడించబడుతుంది. అందువలన సమయానుసారం స్నేహం జోడించడంలో ప్రయత్నం చేయవలసి ఉంటుంది. ఎందుకంటే బాబాతో పాటు ఎక్కడైనా స్నేహం ఉంటే అంటే వ్యక్తులతో అయినా, ప్రకృతి సాధనాలతో అయినా, ఎక్కడైనా కానీ సంకల్పమాత్రంగా అయినా స్నేహం జోడించబడి ఉంటే బాబాతో స్నేహం చేసే వారి లిస్ట్‌లోకి వస్తారు. స్నేహానికి గుర్తు - శ్రమపడకుండానే స్నేహి వైపు స్నేహం స్వతహాగానే ఏర్పడుతుంది. స్నేహం చేసే ఆత్మ ప్రతి సమయం, ప్రతి స్థితిలో, ప్రతి పరిస్థితిలో ఆధారాన్ని అనుభవం చేసుకుంటుంది. ఒకవేళ సాధనాలతో స్నేహం ఉంటే ఆ సమయంలో బాబా కంటే ఎక్కువగా సాధనాలే ఆధారంగా అంటే తోడుగా అనుభవం అవుతాయి. ఆ సమయంలో ఆ ఆత్మ యొక్క సంకల్పంలో బాబా యొక్క స్నేహం కూడా జ్ఞాపకం వస్తుంది, బాబా యొక్క స్నేహం శ్రేష్టమైనది అని కూడా ఆలోచిస్తారు కానీ ఆ సాధనాలు లేదా వ్యక్తి యొక్క ఆధారం కూడా అవసరం అనుకుంటుంది. అందువలన రెండువైపుల స్నేహం సగం, సగం ఉంటుంది కనుక మాటిమాటికి స్నేహం జోడించవలసి ఉంటుంది. ఒకే బలం, ఒకే నమ్మకానికి బదులు ఇతరుల ఆధారం కూడా అవసరంగా అనిపిస్తుంది. అందువలన బాబా యొక్క స్నేహం ద్వారా సర్వప్రాప్తులు ఏవైతే అనుభవం చేసుకోవాలో వాటికి బదులు ఇతరుల తోడు ద్వారా లభించే అల్పకాలిక ప్రాప్తులు తమ వైపు ఆకర్షించుకుంటాయి. ఎంతగా ఆకర్షితం చేస్తాయంటే - అవే అవసరం అని అనుకుంటుంటారు. తగుల్పాటు అనుకోరు కానీ ఆధారంగా భావిస్తారు. వీరినే స్నేహం చేసేవారు అని అంటారు.

**2. స్నేహం నిలుపుకునేవారు** - వీరికి స్నేహం చేయటంతో పాటు వెనువెంట నిలుపుకునేశక్తి కూడా ఉంటుంది. నిలుపుకోవటం అంటే స్నేహానికి బదులు ఇవ్వటం, జవాబు ఇవ్వటం. స్నేహానికి బదులు - స్నేహి బాబా పిల్లలపై ఏవైతే శ్రేష్టఆశలు పెట్టుకుంటున్నారో ఆ సర్వ ఆశలను ప్రత్యక్షంలో పూర్తి చేయాలి. నిలుపుకునేవారు చాలా విషయాలను ప్రత్యక్షంలో చేసి చూపిస్తారు కానీ సదా బాబా సమానంగా అంటే లీనం అయిపోయే అనుభూతి అప్పుడప్పుడు అవుతుంది, అప్పుడప్పుడు అవ్వదు. అయినప్పటికీ నిలుపుకునేవారు సమీపమే కానీ సమానం కాదు. నిలుపుకునేవారికి నిలుపుకున్నదానికి బదులుగా కోటానుకోట్ల ధైర్యం మరియు ఉత్సాహ, ఉల్లాసాల యొక్క సహాయం విశేషంగా బాబా ద్వారా లభిస్తూ ఉంటుంది.

Created by Universal Document Converter

**3. స్నేహంతో లీనం అయిన వారు** – ఇటువంటి ఆత్మల నయనాలలో, ముఖంలో, సంకల్పంలో, ప్రతి కర్మలో సహజంగా మరియు స్వతహాగా స్నేహి బాబా యొక్క తోడు సదా అనుభవం అవుతుంది. బాబా నుండి వారు వేరవ్వరు మరియు వారి నుండి బాబా వేరవ్వరు. ప్రతి సమయం బాబాపై స్నేహనికి బదులుగా లభించిన సర్వప్రాప్తులలో సంపన్నంగా మరియు సంతుష్టంగా ఉంటారు. అందువలన వారికి ఇక ఏ విధమైన ఆధారం ఆకర్షితం చేయలేదు. ఎందుకంటే ఏదోక అల్పకాలిక ప్రాప్తి యొక్క అవసరం కారణంగానే వేరొకరిని తోడుగా చేసుకుంటారు అంటే సంపూర్ణస్నేహంలో తేడా వస్తుంది. స్నేహంలో లీనమైన ఆత్మలు సదా సర్వప్రాప్తులతో సంపన్నంగా ఉన్న కారణంగా సహజంగానే ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు అనే అనుభూతిలో ఉంటారు. అందరు స్నేహీలే కానీ మూడు రకాలుగా ఉన్నారు. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి – నేనెవరు? అని. మిమ్మల్ని మీరైతే తెలుసుకోగలరు కదా! స్నేహీలే, స్నేహం ఉన్న కారణంగానే బ్రాహ్మణజీవితంలో నడుస్తున్నారు. కానీ స్నేహంతో పాటు నిలుపుకునేశక్తిలో నెంబర్‌వారీగా అయిపోతున్నారు. స్నేహంతో పాటు శక్తి కూడా అవసరం. ఎవరిలో స్నేహం మరియు శక్తి సమానంగా ఉంటాయో వారే బాబా సమానంగా అవుతారు. ఇలా లీనమైపోయిన ఆత్మల అనుభవం ఏమిటంటే వారికి బాబా యొక్క స్నేహం నుండి దూరం అవ్వటం కష్టం, లీనమవ్వటం సహజంగా అనిపిస్తుంది. దూరం అవ్వటం కష్టం. ఎందుకంటే లీనమైన ఆత్మకు ఒక బాబాయే ప్రపంచం.

ప్రపంచంలో ఆకర్షితం చేసేవి రెండు విషయాలు. 1. వ్యక్తి యొక్క సంబంధాలు 2. భిన్న భిన్న వైభవాలు లేదా సాధనాల ద్వారా లభించే ప్రాప్తి. లీనమైపోయిన ఆత్మకు సర్వసంబంధాల రసన యొక్క అనుభవం సదా ఒకే బాబా ద్వారా అనుభవం అవుతుంది. సర్వప్రాప్తులకు ఆధారం – ఒకే బాబా. వైభవాలు లేదా సాధనాలు ఆధారం కావు. వైభవం లేదా సాధనం అనేది రచన, బాబా అయితే రచయిత. ఎవరికి అయితే రచయిత ఆధారమో వారికి రచన ద్వారా లభించే అల్పకాలిక ప్రాప్తి గురించి సంకల్పం లేదా స్వప్నం కూడా రాదు. అప్పుడప్పుడు పిల్లల స్థితి చూసి బాప్‌దాదాకి నవ్వు వస్తుంది – నడుస్తూ, నడుస్తూ బీజాన్ని వదిలేసి కొమ్మలురెమ్మలకు ఆకర్షితం అయిపోతున్నారు. కొందరు ఏదొక ఆత్మను ఆధారంగా తయారు చేసుకుంటున్నారు, కొందరు సాధనాలను ఆధారంగా చేసుకుంటున్నారు. ఎందుకంటే బీజానికి అందమైన రంగు, రూపం ఉండవు. కొమ్మలు రెమ్మల రంగు అయితే చాలా అందంగా ఉంటుంది. అంటే దేహాభిమానంలో ఉంటే దేహధారుల సంబంధం సహజ ఆధారంగా అనిపిస్తుంది. కానీ బాబాతో అనుభవం అయితే దేహాభిమానానికి అతీతం అయితే అవుతుంది. దేహాభిమానంలోకి వచ్చే అలవాటు అయిపోయింది, వద్దనుకున్నా కానీ అయిపోతుంది. అందువలన దేహధారి సంబంధాల యొక్క ఆధారం లేదా తోడు అనుభవం అవుతున్నాయి. ఇది సరైనది కాదు అని అర్థం చేసుకుంటున్నా కానీ మరలా తోడుగా చేసుకుంటున్నారు. ఇది చూసి బాప్‌దాదా నవ్వుకుంటున్నారు. ఆ సమయంలో స్థితి నవ్వించేదిగా ఉంటుంది. మీరు క్లాసులలో లేదా ఉపన్యాసాలలో చిలుక కథను చెప్తారు కదా! కుళాయిపై కూర్చోవద్దు అని చిలుకకి చెప్తే అది కుళాయిపై కూర్చుని ఆ మాటే తిరిగి అంటుంది. అదేవిధంగా పిల్లలు కూడా ఆ సమయంలో మనస్సులో ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు అని ఒకవైపు అనుకుంటూ, మాటిమాటికి దానిని మననం చేసుకుంటూ కూడా [illegible]

Created by Universal Document Converter

తోడు కావాలి కదా అనుకుంటున్నారు. అప్పుడు నవ్వు వస్తుంది కదా! ఆ సమయంలోనే మాయ అవకాశం తీసుకుంటుంది. అసత్య తోడుయే సత్యమైన తోడుగా అనుభవం అయ్యే విధంగా బుద్ధిని మార్చేస్తుంది. ఈరోజుల్లో అసత్యమైనది సత్యమైన దానికంటే కూడా బావుంటుంది. అదేవిధంగా ఆ సమయంలో తప్పు ఒప్పులా అనుభవం అవుతుంది. అసత్య తోడు అనే తప్పుడు విషయాన్ని పక్కా చేసేటందుకు లేదా అసత్యాన్ని సత్యంగా రుజువు చేసేటందుకు స్తంభాలు వేసి బలహీన స్థానాన్ని గట్టిగా చేసినట్లు మాయ కూడా బలహీన సంకల్పాన్ని గట్టిగా చేసేటందుకు చాలా సూక్ష్మ స్తంభాలను వేస్తుంది. ఏ స్తంభాలు వేస్తుంది? ఇలా అయితే అవుతూనే ఉంటుంది, పెద్ద పెద్ద వారు కూడా ఇలాగే చేస్తున్నారు, ఇలాగే నడుస్తున్నారు, ఇప్పుడు అయితే పురుషార్థిలం కదా, సంపూర్ణంగా కాలేదు కనుక ఏదొక లోపం ఉంటుంది, ఇక ముందు సంపూర్ణం అయిపోతాం... ఇటువంటి వ్యర్థ సంకల్పాలు అనే స్తంభాలను వేసి బలహీనతను గట్టిగా చేస్తుంది. ఇటువంటి స్తంభాలను ఆధారంగా చేసుకోకూడదు. సమయం వచ్చినప్పుడు ఈ కృత్రిమ స్తంభాలు మోసగిస్తాయి. సదా సర్వసంబంధాల తోడు ఒకే బాబాతో ఉండాలి, ఈ అనుభవాన్ని తక్కువగా చేసుకుంటున్నారు. ఈ సర్వ సంబందాల యొక్క అనుభవాన్ని పెంచుకోండి. సర్వ సంబంధాల అనుభూతి తక్కువగా ఉన్న కారణంగా ఎక్కడోక్కడ అల్పకాలిక సంబంధం జోడించబడుతుంది. స్థూల జీవితంలో కూడా స్థూల రూపం యొక్క తోడు లేదా ప్రతి పరిస్థితి స్థూల రూపంలో కూడా సహాయం ఇచ్చేవారు బాబా. ఈ అనుభవాన్ని మరింత పెంచుకోండి. బాబా అయితే సూక్ష్మంలో సహాయం చేస్తారు అనుకోకండి, నిరాకారుడు, ఆకారుడు కానీ సాకారుడు కాదు కదా అనుకోకండి, ప్రతి సంబంధాన్ని సాకారంగా కూడా అనుభవం చేసుకోగలరు, తోడుని సాకార స్వరూపంలో అనుభవం చేసుకోగలరు.

ఈ అనుభూతిని గుహ్యంగా అర్థం చేసుకోండి మరియు స్వయాన్ని ఈ విషయంలో గట్టిగా చేసుకోండి. అప్పుడు వ్యక్తి, వైభవాలు, సాధనాలు తమ వైపుకి ఆకర్షించలేవు. సాధనాలను నిమిత్త మాత్రంగా కార్యంలో ఉపయోగించాలి లేదా సాక్షియై సేవ కోసం ఉపయోగించాలి, ఈ అనుభూతిని పెంచుకోండి. ఆధారంగా చేసుకోకండి, నిమిత్తమాత్రంగా ఉపయోగించుకోండి – అటువంటి వారినే స్నేహంలో లీనమైన సమాన ఆత్మ అని అంటారు. నేనెవరు? అని మీకు మీరు ఆలోచించుకోండి. అర్థమైందా!

**సదా స్నేహంలో లీనమైన సమాన ఆత్మలకు, సదా ఒకే బాబాతో సర్వ సంబంధాలను అనుభవం చేసుకునే ఆత్మలకు, సదా ఒకే బాబాని ఆధారమూర్తులుగా, సత్యమైన తోడుగా అనుభవం చేసుకునే ఆత్మలకు, సదా సర్వ ప్రాప్తులను రచయిత బాబా ద్వారా అనుభవం చేసుకునేవారికి, సదా సహజంగా, స్వతహాగా ఒకే బలం, ఒకే నమ్మకాన్ని అనుభవం చేసుకునే సత్యమైన స్నేహి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter